


"హలో ఇంతాలస్యం చేశావేం? రోజూ అయిదు కొడుతుండగానే నా యెదుట ఉండేవాడివి." "అవును.లేటయింది. ఈ రోజు నామనస్సంతా చికాకుగావుంది. ఈసాయంత్రం ప్రశాంతంగ గడపాలనిఉంది."

"అంతేగద. ప్రశాంతి కావాలంటె సముద్రం ఒడ్డుఉంది. కాదంటావా? దేవాలయంలో చెరువుగట్టు ఉంది. ఇప్పుడు చెప్పు. రెండింటిలో ఎక్కడకువెళ్దాం?"

"వద్దుమధూ. ఈ రోజుమనం ఎక్కడకూ వెళ్ళొద్దు. ఈ మేడమీద వరండాలో ఇలాగే కూర్చుందాం."

"వాట్ ఎ వండర్? ఉత్తరభారతంలో ఉంటూ ప్రతిరాత్రీ పన్నెండు వరకు క్లబ్‌లోకూర్చునే నువ్వు ఈ రోజు ఇంట్లోనే ఉందాం అంటున్నావా?" "అవున్రా. ఈ రోజు నువ్వు కథచెప్పు, నేనువింటూ కూర్చుంటాను."

"నాకు వ్రాయటమే గాని చెప్పటం రాదురా." "అదేంకుదరదు. వ్రాస్తున్నాననుకొంటూ చెప్పు. ఎస్. కమాన్" కుర్చీలో వెనక్కు జారగిల పడ్డాడు సుధాకర్.

"ఆ. అన్నట్లు నువ్వు చెప్పబోయే కథకు కొన్నిషరతులున్నాయి."

"ఏమిటో అవి?"

నువ్వుచెప్పేది ప్రేమకథ కాకూడదు ?"

"ఎందుకు కాకూడదు ?"

"అవి చదివీ చదివీ, సినిమాల్లో చూసి చూసి విసుగెత్తింది."

"అయితే రాజకీయం చెప్పనా?"

"అది అసలే వద్దు, కుట్రలు.... కుయుక్తులు.... స్వార్థం వీటితో నిండి మనిషిని మనిషిగా గుర్తించని రాజకీయమంటె నాకుచెడ్డ చిరాకు."

"సరే. అయితే నేనెలాంటి కథ చెప్పాలో అదికూడ నువ్వే చెప్పు."

"నువ్వు చెప్పేకథ అసహజంగా ఉండకూడదు. అభూతకల్పన అసలే కాకూడదు ."

"సరే".

* * *

"మొన్న డిబేట్‌లో మీరు స్త్రీపురుష అవగాహనగురించి చక్కగాచెప్పారు." అన్నది వసంత. "అవును వసంతా. స్త్రీలు పురుషులకు దూరంగా తొలు

గుతూ ఉండటంవల్లనే నేటి యువతీ యువకుల సంసారాల్లో ఇన్ని అవకతవకలు. పెళ్ళికిముందే ఇద్దరూ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెలిబుచ్చుకొనేటట్లు, తమజీవిత భాగస్వామిని తామే ఎన్నుకొనేటట్లు అవకాశాన్ని కలిగిస్తే ఇన్నికష్టాలు, దుఃఖాలు, నిస్పృహలు ఎందుకు కలుగుతాయి?"

"బాగుందండీ. పూర్వమంతా ప్రేమ వివాహాలు, ఈ పద్ధతిని వివాహానికి ముందే స్త్రీ పురుషస్నేహాలు ఉన్నాయా? వారుమాత్రం జీవించలేదా? సుఖసంతోషాలు అనుభవించలేదా?"

"వెనుకటి స్త్రీ ఎలాంటిసుఖం అనుభవించిందంటావ్? పురుషునిక్రింద బానిసై స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి, కూపస్థ మండూకంలా, ఒక జీవచ్ఛవంలా పడివుండేది. పురుషునితో సమానంగా ఈ నాడు స్త్రీ ముందంజ వేస్తోంది. ప్రతివిషయం లోను తన హక్కును నిరూపించుకొంటోంది."

'మీరుచెప్పేది నిజమే. ఈనాటి స్త్రీ పురుషునితో సమానంగ చదువుకొంటోంది. సంపాదిస్తోంది. అన్నిరంగాల్లో పురుషునితో సమానంగా స్త్రీ కనిపిస్తోంది. కాని ఆనాటి స్త్రీ భార్యగా పొందిన మనశ్శాంతిని ఈ నాటి స్త్రీ పొందలేకపోతోంది. ఇంటిపని, పిల్లల పని చూసుకోంటూ, ఆ పైన ఉద్యోగం చేస్తూ రోజూ క్షణం తీరిక లేకుండా శ్రమపడి సంపాదిస్తుంది. కాని అలా సంపాదించే స్త్రీలు ఎంతమంది తమఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టగలుగుతున్నారు? ఎందరు భర్తలు భార్యాసంపాదనకూడ తమచేతిలో వేసికొని ఆమెకు ఆ సంపాదనపై ఎలాంటి హక్కు లేకుండ చేయటం లేదు?" ఆవేశంగా అంది.

"అది ఒకరి నొకరు అర్థం చేసికోడంలో ఉంది."

"కాని ఆ అర్థంచేసికోవడంఅనేది మన అమ్మమ్మల కాలంలో లేదే? వాళ్ళు భర్త చెప్పినది చేయడమేతప్ప స్వతంత్రించి చేయడమంటూ ఉండేదికాదు, ఆనాటి భార్యలకుస్వంత అభిప్రాయాలు, స్వంత ఆలోచనలు ఉండేవికాదు. అంతా మగవాడిదే. అతడిఅభిప్రాయమే ఆమె అభిప్రాయం. సంసారబాధ్యత భర్త పైవదిలి నిశ్చితంగ ఉండేది. భర్త నీడలో ప్రశాంతంగా బ్రతికింది ఆనాటి స్త్రీ."

"అదికాదువసంతా. అయితే ఆ నాడు దుఃఖాలు, బాధలు లేవంటావా? ఈనాడు ఈమార్గాన్ని అనుసరిస్తే ఇంకాఎక్కువ పరస్పర అవగాహన, ఆనందం ఉండదంటావా? తనను ప్రేమించి గౌరవించే జీవిత భాగస్వామి దొరకటం ప్రతి ఒక్కరి అదృష్టం కాదా? ప్రేమే కదా హృదయ ద్వారాలు తెరిచేది!"

"అందుకే ప్రేమ వివాహాలు ఇంత లక్షణంగా ఉంటున్నాయి. ప్రేమప్రేమంటూ పెళ్ళిచేసికోడం, ఆ మరునాటినుండి కీచులాటలు మూడోనాడు ఎడమొఖం, పెడముఖం, ఇవేగా ఈ నాటి ప్రేమ వివాహాలు!"

"అయితే పెద్దలు చేసిన వివాహాలే మంచిదంటావు. అలాటి కుటుంబాలన్నీ సంతోషంతో, అనురాగంతో వెల్లివిరిసిపోతున్నవనా నీ ఉద్దేశం. అసలు వసంతా! నన్నడిగితే ఇదంతా స్త్రీలో వచ్చిన మార్పే అంటాను"


"కాదనను. ఈనాటి స్త్రీ ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో నుండి చూసి భయపడుతోంది. భర్త మాటవింటే తను బానిస అయినట్లు, భర్తఇష్టానికి ప్రాముఖ్యత యిస్తే తన వ్యక్తిత్వం కోల్పోయినట్లు భర్త విసుగు కనబరిస్తే తనను అవమానించినట్లు ఊహిస్తోంది. అదీగాక ఈ నాటి స్త్రీ ఆత్మాభిమానంఅంటూ ఆత్మావగాహనం చేసికోవటం మరిచిపోతుంది. అఫ్‌కోర్స్! నేనిలా మాట్లాడితే మీరంతా అమ్మమ్మ అంటారు అవునా?" నవ్వింది వసంత.

"నో నో. నీ మాటల్లో నిజం లేకపోలేదు. నీ మాటలు వింటుంటే ఏమనిపిస్తోందో తెలుసా?"

"నిన్ను చేసికొనే వాడెవడో గాని సుఖపడిపోతాడు."


# సెకస్ హాస్పిటల్

(సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స)



దురభ్యాసాలకు లోనై దాంపత్య సుఖం అనుభవించలేనివారు వెంటనే

25 న. పై. స్టాంపు పంపి సంప్రదించండి.

డా॥ ఎ. పూర్ణచంద్రరావు

*N. D. F. N. F. U. (Ceylon) R. A. M. P.*

మ్యూజియంరోడ్ : : గవర్నర్‌పేట

**విజయవాడ-2**

"యూ సిల్లీ."

*　　*　　*

"నీ పద్ధతి నాకేం నచ్చలేదు" ఇసుకను చేతిలోకి తీసికొని ధారగా పోస్తూ అంది వసంత.

"నేనేం చేశానబ్బా? ఈ చక్కటి సాయంత్రం .... ఎదురుగా సముద్రం నుండి చల్లటిగాలి, ఎగిసిపడే అలలూ. ఏకాంతంగా మనమిద్దరం .... ఇలాటి సమయంలో నా పద్ధతి నీకేం నచ్చలేదో తెలియదు"....ఆశ్చర్యాన్ని అభినయిస్తు అడిగాడు రాజేష్.

"అదే నచ్చలేదంటున్నాను. నీతో పాటు నన్నూ కాలేజీకి ఎగనాంపెట్టించి ఈ షికార్లేమిటీ అని."

"అవుసూ. మనిద్దరికీ కాలేజీ అంత అవసరమంటావా ?"

"నీకు లేదేమోగాని నాకు చాలా ఉంది నేను కాలేజీలో చేరింది డిగ్రీ కోసం."

"అయితే అందరూ చేరేదెందుకో?"

"అందరూ ఏమోగాని నీలాంటివారు మాత్రం ఇలా ఆడపిల్లల్ని వెంటేసుకు తిరగటం కోసం"

"మరి ఆ ఆడపిల్లలు నా వెంట ఎందుకు వస్తూన్నట్లో ?"

"బుద్ధిలేక" లేచి నిలబడింది వసంత

"అరే. అదంతా కోపమే. అయినా అందమైనవాళ్ళు కోపంలో మరింత అందంగా ఉంటారే"

"ఆహా" వెక్కిరిస్తూ అంది.

"ఊ. కావాలంటె కోపంగా నిలబడు ఒక ఫోటోతీసి చూపెడతాను"

ఇద్దరూ నవ్వు.

"చూడు రాజేష్; ఇలా రోజూ మనిద్దరం కలిసి తిరగటం మంచిదంటావా"

"మంచీ-చెడూ అలావుంచు. మనం ఒకరినొకరం చూసుకోకుండా, కల్సుకోకుండ ఒక్కరోజు వుండగలమంటావా"

"లేదన్నట్లు" తల వూపింది;

"అందుకే మనకిది తప్పదు" అమెకు దగరగా వచ్చి భుజాలమీద చేతులు వేస్తూ అన్నాడు.

"చీకటి పడుతోంది. ఇక వెళదాం. ఆలస్యం అయితే అమ్మకు చెప్పటానికి అబద్ధం వెతుక్కోవాలి."

"ఆ మాత్రం అబద్ధమే దొరకదా. కాలేజీలో మీటింగు ఉందంటే పోలా."

"మా అమ్మ సంగతి నీకు తెలియదు. ఆమెముందు అబద్ధమాడే ధైర్యం నాకు లేదు. ఎప్పుడైనా అలాంటి సాహసం



"కోటలోపాగా" వేసిన
జయసుధ

చేసినా వెంటనే పట్టుబడిపోతాను."

'మీఅమ్మలో ఏమైనా శక్తులున్నవా'

"ఆ శక్తి పేరు మాతృప్రేమ. ఆమె పెంపకం అలాంటిది, ఇంతవరకూ అమ్మ ఏమీ అడగలేదు. కాని అడిగి వుంటే మనవిషయం అమ్మకు చెప్పేసేదాన్ని.

"అయితే మీ అమ్మగార్ని చూడాలి"

"ఇప్పుడుమాత్రం కాదు. నువ్వింటికెళ్ళు."

వసంత ఇంటికి వచ్చేటప్పటికి పార్వతి వంట చేస్తోంది. వసంతను చూడగానే, "ఇంతాలశ్యం అయిందేం" అంటూ కాఫీ అందించింది.

"మావయ్య వచ్చి వెళ్ళాడు" కాఫీ త్రాగుతున్న వసంతతో అంది.

"ఊ"

"వాళ్ళ ఊర్లో ఏదో మంచి సంబంధముందని, నిన్ను చేసికోటానికి వాళ్ళు సుముఖంగా ఉన్నారని చెప్పాడు."

"నా కిప్పుడు పెళ్ళేమిటమ్మా."

'అంటే'

"అంటే డిగ్రీ వచ్చేవరకు అలాంటివేం పెట్టకు. ఇంతవరకూ వచ్చిన నా చదువును మధ్యలో ఆపను."

"బాగుందే. ఊరికే ఇంట్లో వుంటె ఏమౌతుందని ఆ మూడుముళ్ళు పడే వరకు చదువు కానియే అనుకొన్నాను గాని తీరా కలిసొచ్చిన సంబంధం వస్తే కాదంటే ఎలా? ఈ రోజుల్లో ఆడపిల్ల పెళ్ళంటె మాటలతో లేదు."

"డబ్బుతో వుంది అవునా? ఆ డబ్బు నువ్వెక్కడినుండి తెస్తావు? ఉన్న ఇల్లు అమ్ముతావా? తాకట్టు పెడతావా ?"

"అదికాదే వసంతా. వాళ్ళు కట్నం ఏమీ కోరకుండా నిన్ను చేసికొంటామన్నారట. అందుకే నాకీ ఆతృత, నా తల్లివి కదూ. నా మాటవిని ఒప్పుకో. కట్నంకోరకుండా చేసికొనే ఆ అబ్బాయి మంచివాడై వుంటాడు- పెళ్ళయిన తర్వాత అతడిని వప్పించి చదువుకో. నీ పెళ్ళి జరిగితే నాకీ జీవితంలో కావల్సిందేమీ లేదు" ఆ కంఠం దుద్ధమైంది.

వసంత తల్లిముఖంలోకి నిదానించి చూసింది. తనకోసం తల్లిపడే ఆవేదనా ఆరాటం ఆ ముఖంలో స్పష్టంగా కనబడినయి.

"నన్ను కొంచెం ఆలోచించుకోనీ అమ్మా" అంటూ గదిలోకి వెళ్ళింది.

*　　*　　*

"రాజేష్ ఈ రోజు నీతో మాట్లాడాలి అలా ఎక్కడైనా వెళదాం" హాస్టల్ దారి పట్టిన రాజేష్‌ను అడిగింది వసంత.

'రోజూ మాట్లాడుకొంటూనే వున్నాముగా!'

'అలాకాదు, ఇది ముఖ్యవిషయం'

'సరే, అదేంటో చెప్పు' గడ్డిమీద కూర్చుంటూ అడిగాడు.

'అదే పెళ్ళిసంగతి'

పెళ్ళా, ఎవరి పెళ్ళి చెప్పు'

'ఎవరిపెళ్ళో అయితే మనకెందుకు ? మనపెళ్ళి విషయం! అమ్మ నాకు వేరే సంబంధం చూస్తోంది"

'ఇంకేం? చేసేసుకో'

'రాజేష్, నేను సీరియస్‌గా అడుగుతున్నాను. నీ పరీక్షలవగానే పెళ్ళి చేసికొందాం;'

'పెళ్లా? నిన్నా!'

'అలా మాట్లాడకు రాజేష్! ఇన్నాళ్ళ మన ప్రేమా....'

ప్రేమంటే ఉండొచ్చు, కానీ పెళ్ళంటావేమిటి ?' చూడు వసంతా, నేను చిన్నవాడ్ని. ఇంకా జీవితం ఎంతోఉంది ఈ డిగ్రీతో నా చదువు ఆగదు! ఇంకా చదవాలి, ఎంతో పైకిరావాలి, నేను నా భవిష్యత్తులో ఒక ఖరీదైన మనిషిని కావాలని ఆశపడుతున్నాను. అలాట్టప్పుడు నిన్నుచేసికొంటె నా భవిషత్తు ఏం గాను?"

"నువ్వనే దేమిటి రాజేష్" భయంగా అడిగింది.

"ఏముంది? నాకు డబ్బులేదు. గాని అందంఉంది. తెలివితేటలున్నాయి. ఏ బంగారు పిచ్చుకనోపడితే నా భవిష్యత్తు అంతా బంగారం. ఇంకా పెద్దచదువులు చదవాలి. ఫారెన్ వెళ్లాలి...." విలాసంగ చెపుతుంటే

"ఒక మేడా.... కారూ.... బొచ్చుకుక్కా ఉండాలి. అదేగా నువ్వుచెప్పేది? నువ్వింత నీచుడవనుకోలేదు. కేవలం నువ్వు డబ్బుమనిషివేనని తెలిస్తే నీఛాయలకు కూడా వచ్చేదాన్నికాదు. ఎంత మోసం? నీ ప్రతాపమంతా ఉపన్యాసాలలోనేనా? డబ్బుకోసం ప్రాకులాడేవాడివి నాలోఆశలు ఎందుకురేపావ్?"

"నేను నిన్ను పెళ్ళిచేసికొంటానని ఎప్పుడూ చెప్పలేదే?"

"అవును. చెప్పలేదు. పెళ్ళిచేసికోని వాడివి నాతోకలిసి ఎందుకు తిరిగావు?"

"నేను రమ్మన్నాను. నువ్వొచ్చావు. అది నా తప్పా?"

"అవును. తప్పంతానాదే. నిన్నిలా మూర్ఖంగానమ్మటం నా తప్పే. కేవలం మాటలలోనే నీ ఆశయాలనీ, అవి ఆచరణలో పెట్టవలసి వచ్చినప్పుడు వెనుకడుగు వేసేటంత దుర్బలుడవనీ నేను ఊహించలేకపోయాను. ఇంత వ్యక్తి


Phone : **695**

**SRI NAGESWARI ENGINEERING WORKS**

**ENGINEERS & CONTRACTORS**

*Proprietors : BALAGAM VENKATANARAYANA SONS Co.,*

Manufacturers : Rice Mill Parts, Sheller Plates, Separators, Cones (German Type), Rubber Shellers, Shellers (American Type), Oil Engine Parts

*Jagannadhapuram :* **MACHILIPATNAM,** (A. P.)



**KOPPULA NAGURIAH**

**GOLLAPROLU,** E. Godavari Dt. (A. P.)

**D. K. S. BRAND AGMARK GHEE SUPPLIERS**

*Sister Concerns : 1) Koppula Naguriah Finance Corporation.*
*2) Vani Finance Corporation.*

PHONE : **28**


త్వం లేనినిన్ను ప్రేమించటం, పెళ్ళి చేసికొంటావని భ్రమించటం.... అంతా నాతప్పే. కాని ప్రతిఆడపిల్ల విషయంలో ఇలాగే ప్రవర్తించి సుఖపడతా నని మాత్రం అనుకోకు. నీ ఈ పాపాలకు పశ్చాత్తాపం పొందే రోజు ఒకటి వస్తుందని మరిచిపోకు."

"ఆడపిల్లవు! ఇంతఆవేశం, కోపం నీ వంటికి మంచిదికాదు." విలాసంగా నవ్వేడు.

"అవును. ఆడపిల్లనే. కాని నీమాదిరిగ వేదికలెక్కి ఆదర్శాల ఉపన్యాసాలిచ్చి జీవితంలో మరోలా ప్రవర్తించను. 'నీపాదాలదగర ఇంత చోటివ్వు' అంటూ నీ పాదాలను కన్నీటితో కడిగే స్త్రీని మాత్రంకాదు. నువ్వు వివాహం చేసికోనన్నంత మాత్రాన గ్రుక్కెడు విషం మింగి మరణించేదాన్ని అంతకంటేకాదు."

"ఓ హో"

"నేను పుట్టింది బ్రతకటానికి. నేను బ్రతుక్కి భయపడను. ఎన్ని కష్టాలు వచ్చినా, బాధలు వచ్చినా భరిస్తాను. ఈ జీవితాన్ని సాధిస్తాను. నీ లాంటి చవటలుండబట్టే దేశం ఇలా తగలబడింది. మీకు బుద్ధిచెప్పేరోజు త్వరలో వస్తుందిలే కాచుకో" అంటూ సవాల్ చేసి వెనుతిరిగింది.




ఆమె అభిమానం దెబ్బతింది.

"వసంత అంత కోపంగా వెళ్తుందే మిత్రా? అటు వస్తూ ప్రసాద్ అడిగాడు.

"ఏముందీ? పాతకథే. పెళ్ళిచేసి కొందామని అడిగింది. వీల్లేదన్నాను. అంతలో ఆశ్రతాచులా బుస్సుమని లేచింది. 'నేనునిన్నేమీ ప్రాధేయపడను ఈ జీవితాన్ని సాధించి తీరుతాను' అంటూ సవాల్ చేసి మరీ పోయింది."

"వివాహం చేసికొనే ఉద్దేశ్యం లేని వాడివి ఇన్నాళ్ళూ ఆమెతో ఎందుకు తిరిగినట్లు?

'సరిగ్గా ఈ ప్రశ్నే వసంత కూడ అడిగింది. ఇందులో నాకు విచిత్రం ఏమీ కనిపించటం లేదు. వయస్సులో వున్న అమ్మాయి, అబ్బాయి ఆకర్షితులయ్యారు అబ్బాయి 'నాతో రా' అన్నాడు. అమ్మాయి వెంటపడి వచ్చింది. ఇందులో ఆశ్చర్యం ఏముంది? చాల సాధారణ విషయమన్నట్లు చెపుతున్న రాజేష్‌ను ప్రసాద్ తీక్షణంగా చూశాడు.

'ఇది నీకు విలాసంగా కనిపించవచ్చు గాని అవతలివ్యక్తి నీ ఈ ప్రవర్తన పట్ల ఎలాటి ఆశలు పెట్టుకొందో నువ్విలా అనటంతో ఆమె ఎంత వేదన పడివుంటుందో ఆలోచించావా? పైగా వసంత అందరిలాటిది కాదు. ఆమె వ్యక్తిత్వం కలది."

"నేనెన్నడూ ఆమెను వివాహం చేసికొంటానని అనలేదు."

"మాటలలో నువ్విలా అని ఉండకపోవచ్చు. కాని నీ చేష్టలకు అర్థం అదే కదా? సరే. అదలా వదిలెయ్. అసలు విషయం చెప్పు. వసంతను నువ్వు వివాహం చేసుకోటానికి నీ అభ్యంతరం ఏమిటి?"

"నాకు వివాహం పట్ల ఎన్నో ఆశలు న్నాయి. భావిలో ఎంతో ధనవంతుడిని కావాలని, ఆ ధనంతో నా కీర్తిప్రతిష్ఠలు విస్తరిల్లాలని, విదేశాలు వెళ్ళాలని ఇలాగే.... ఏవో కోరికలు! మరిసామాన్య

మైన వసంతను చేసికొంటె నాకు లభించేదేమిటి ?"

"వీటన్నిటిని మించిన అభిమానం, ఆప్యాయతా ఆమెనుండి నీకు లభించి వుండేవి. తనను ప్రేమించే స్త్రీ భార్యగా లభించటమనేది నిజంగా మగవాడిఅదృష్టంరా. అందులో వసంతలాటి స్త్రీ నీకు భాగస్వామిగా లభించి వుంటె నీ జీవితమే సాఫీగా నడిచేది. ఆమె నిన్నొక ఆదర్శవ్యక్తిగా తీర్చిదిద్దేది "

రాజేష్ విస్మయంగా అతడినిచూస్తూ వింటున్నాడు. ప్రసాద్ పచార్లు చేస్తూ మళ్ళీ చెప్పాడు.

"రాజేష్ డబ్బును, కీర్తిని ఈ రోజు కాకపోతే మరోరోజు సంపాదించగలవు. కాని మనస్ఫూర్తిగా నిన్నభిమానించే భార్యను నువ్వు మళ్ళీ పొందలేకపోవచ్చు, నువ్వు గడించిన లక్షలతో అభిమానం, ఆప్యాయతా కొనగలవా? ఆలోచించు రాజేషు "

"ప్రసాద్. నీమాటల్లో నాకు నిజం కనిపిస్తుందిరా, కాని యిప్పుడు ఏం చేయను ?"

"వెంటనేవెళ్ళి వసంతను క్షమాపణ కోరి నీ జీవితంలోకి ఆహ్వానించు. జీవితాంతం నీకుమనశ్శాంతి దొరుకుతుంది"

"అదంత తేలికంటావా ? అసలే వసంత అభిమానం కలది. నన్ను క్షమిస్తుందంటావా ?"

"ఎంతైనా ఆమె స్త్రీ అన్న విషయం మరిచిపోయావ్ ?"

o o o

రాజేషు హాస్టల్లో ఉండేవాడు. లెక్చరర్స్ హాస్టలుకూడ దానికి రెండుగజాల దూరంలోనే వుంది. రాజేషు మంచి మార్కులు సంపాదించే విద్యార్థే. లెక్చరర్సులో ఏ చెడ్డపేరులేని మంచివిద్యార్థి. అభ్యుదయ భావాలో, ఆధునిక భావాలో కల మనిషి.

మరి మన వసంత! చాల అందగత్తె తెగింపు కలది. జీవితాన్ని సాధించగలననే ధీమాగలది. రాజేషును నాలుగూ దులిపేసరికి పాపం వసంతకు టైమ్ వేస్టయింది. చీకటిపడింది కూడాను.

ఇంటికి బయలేరిందివసంత. రాజేష్ లాటి బురఖారాయుళ్ళ మీద గొంతువరకూ కోపంతో.

చీకటిగా వుంది. కామాంధుడి కోరికలా నల్లగా వుంది.


Phone: 29

# JAYA GENERAL STORES

*Proprietor :*
**VETSA CHALAPATI RAO**

*MANURES DEALERS*
**BANTUMILLI**
Krishna Dt. (A. P.)



Phone : 254

# S. V. S. ENGINEERING WORKS
## ENGINEERS & CONTRACTORS

*Partners : KOLLU NAGABHUSHANAM & SUBBA RAO*


Manufacturers of Modern Steel Rice Plants ($\frac{1}{2}$, $\frac{3}{4}$, 1, $1\frac{1}{2}$, 2Tons) Capacity, Modern Type Separaters, Cones (German Type) Shellers (American Type) Modern Rubber Shellers (West German Type) Paddy Cleaners, Steel Elevators, Dust Blowers, Oil Filters and Decardicators.

**JAGANNADHAPURAM, MASULIPATNAM**

ఆ చీకటిలో వెళ్తున్నది వసంత స్టూడెంట్స్ హాస్టలుకి, లెక్చరర్స్ హాస్టలుకి మధ్యనుండి.

వెలుగురేఖలాటి వసంతను చీకటి కప్పేసింది. ఆ దారి అలవాటయినది, కొద్దిగ ధైర్యంకలది కావటంతో వసంత ధైర్యంగానే నడుస్తుంది.

ఆ చీకట్లో ఎవరో మీదపడబోయి నట్లనిపించి, "ఎవరూ?" అని గద్దించింది. గట్టిగా ఎవరో బంధించేసరికి గట్టిగా కేకవేసింది వసంత ఒకటి — రెండు — మూడు — వాల నీడలలాటి ఆకారాల్ని.




○ ○ ○

"అదేమిటే వసూ అలా వున్నావ్, ఏం జరిగింది?"

"................"

"నాకు చెప్పటానికి సందేహిస్తు న్నావా? నేను మీ అమ్మనే" దగ్గరగా తీసికొని బుజగిస్తూ అడిగింది.

'అమ్మా నేనొకరికిమనసిచ్చానమ్మా'

'అతడు నిన్ను వివాహంచేసికొంటానని మాట యిచ్చాడా ?'

'లేదమ్మా, కాని ఇద్దరం పెళ్ళిచేసికొనేటంత దగ్గరగా తిరిగాం, ఒకరి మనస్సు మరొకరికి అర్థమయ్యేలా మాట్లాడుకొన్నాం.'

పార్వతి మాట్లాడలేదు.

"కోపమా అమ్మా"

"వసంతా, వివాహాలనేవి పేరుకు మనం చేసికొంటున్నాం గాని అసలు భగవంతుడు ఏనాడో చేసి వుంటాడు. జీవితంలో పరిపూర్ణత సంతరించుకోని వయస్సు మీది. మనసు పరిపక్వత చెందక ఈ వయస్సులో అన్నీ ఆలోచిస్తారు. ప్రేమ, మనసు అంటారు. కాని మీ మీద ఆశలు పెట్టుకొని, మీ భవిష్యతును దృష్టిలో వుంచుకొని అన్నివిధాల మీరు సుఖపడాలనే తాపత్రయంతో తలిదండ్రులు నిర్ణయించే సంబంధాలు నిరాకరిస్తారు. కాని వసంతా! ఈ తలిదండ్రుల ఆశీర్వాదాలతో జరిగే వివాహాలెంత జయప్రదమో ఈనాటి నవతరం అరం చేసికోదు. ఆశయాలు ఈ తరానికే కాదమ్మా, మా తరానికీ వున్నాయి అవి మా బిడ్డలద్వార ఫలించాలనే ఆశలూ వున్నాయి. అయినా అది గ్రహించరు మీ తరంవారు."

వసంత ఆశ్చర్యంగా కళ్లు పెద్దవి చేస్తూ తల్లిముఖంలోకి చూసింది.

"ఈ నవతరంలో రెండే వర్గాలు. ఒకవర్గం తాము నైతికంగా పతనమౌతూనే భావిజీవితాన్ని డబ్బుతో సుఖమయం చేసికోవాలనుకొనేవారు మరో వర్గంవారు. నీతినిజాయితీలు ఆయుధంగ వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం కలిగి భావి జీవితానికి అందాల నిచ్చెనలు వేసేవారు ఏదిఏమైనా ఈ దేశంలో స్త్రీకి ఒక న్యాయం, పురుషునికి ఒక న్యాయం వున్నంతకాలం జనత ప్రగతిని సాధించలేదు."

"అలా అనకమ్మా మా తరంలోనే ఆ ప్రగతిని సాధించి తీరుతాం" ఒకనాటి సంభాషణ గుర్తు వచ్చింది పార్వతికి.

"వసంతా, ఇదేనా నువ్వు సాధించిన ప్రగతి?" ప్రశ్నించుకొంది పార్వతి నీరెండిన గాజుకళ్ళతో తదేకంగా చూస్తూ—

ఒకనాటి సాయంత్రం నది ఒడ్డుకు ఒక శవం కొట్టుకువచ్చింది. నగ్నంగానే వున్నది. కుళ్లిపోతూ వుంది. ఘోరంగా వుంది. గుర్తుపట్టటానికి వీలుకులేకుండా వుంది. ప్రశాంత నదీ తీరంలో ప్రళయగర్జనలా భయం కలిగించేదిలా తేలివచ్చింది శవం.

పోలీసులొచ్చారు, ఏమిటన్నారు ? ఎవరిదన్నారు ? చివరికి గుర్తించారు చేతికి మిగిలిన వసంత చేతిగాజులు ఆధారంగా.

ఆత్మహత్యా ? హత్యా ?

చివరకు తేల్చారు హత్యే అయి వుంటుందని. మానభంగం జరిగిందన్నారు. ఒక్కరివలన కాదు. మరి .... అంకె చెప్పలేదు. (దడుచుకుంటారనా?) స్పృహతప్పి వున్నప్పుడే నీటిలోకి త్రోసివుండాలన్నారు.

పోస్టుమార్టమ్ అనంతరం శవాన్ని వసంత తల్లికి అప్పగించారు.

తెల్లనిగుడ్డ పూర్తిగ కప్పివేయబడ్డ శరీరం వసంతదేనా ?

అవును! ఒకప్పుడు అందమైన, ఆరోగ్యవంతమైన వసంతదే.

నీరెండిన గాజుకళ్ళతో తదేకంగా చూస్తున్న ఆమె వసంత తల్లి.

○ ○ ○

నీరునిండిన కళ్ళతోస్థంబానికి ఆను

కొని దినాలుగా చూస్తుంది సుజాత.

"ఎందుకలా స్త్రీ జాతినే చులకనగా మాట్లాడుతావ్! ఈనాటి స్త్రీ పురుషునికి ఒక సవాల్! ఆమె ఎందులోను పురుషుని కంటె తక్కువకాదు సుజాతా! స్త్రీకి ఆత్మాభిమానం, వ్యక్తిత్వం అనేవి వుంటే ఎలాటి సంఘటననైనా తట్టుకోగలదు" ఒకనాటి వసంత మాటలుగుర్తు వచ్చాయి సుజాతకు.

"నీ అభిమానం, వ్యక్తిత్వం ఇలా పరిణమించాయా వసంతా."

మరో మూల మోకాళ్ళమీద తల పెట్టుకొని ఏడుస్తున్న పద్మ సుజాత చేయి భుజంమీద పడటంతో తలఎత్తింది ఆ కళ్ళు వర్షిస్తున్నయి.

"ఛీ! ఛీ! యీ హత్యలు, ఆత్మహత్యల గురించి నాముందు మాట్లాడకండి, నాకవంటె అసహ్యం. జీవితం జీవించటానికి! బ్రతికి సాధించాలి గానీ చచ్చి ఎవర్ని సాధిస్తాం? ఏమిసాధిస్తాం పరిస్థితులకు మనం తలవంచకూడదు. పరిస్థితులే మనకు తలవంచేటట్లు చేయాలి. చూడు పద్మా! ఇంకెప్పుడూ ఇలాటి పిరికిఊహలు నీ మనసులోకి రానివ్వకు బ్రేవ్!" తనయెదుట వసంత నిలబడి మాట్లాడినట్లే వుంది పద్మకు.

"ఇదేనా నీ జీవితం వసంతా!" తల వంచుకొని ఏడుస్తోంది పద్మ.

"అందరూ ఇలా కూర్చుంటె ఎలా? శవాన్ని తరలించే ఏర్పాట్లు చూడండి" ఒక వృద్ధుడు అన్నాడు.

ఇంటినిండా మనుషులు వున్నారు. వారు బంధువులు కారు. వసంత స్నేహితులు. ఒకనాటి వసంత అభిమానులు. వసంత భావాలకు ముగ్ధులైనవారు.

అడుగులో అడుగు వేసికొంటూ నెమ్మదిగావచ్చి శవం ప్రక్కనే కూర్చున్నాడు ప్రసాద్. ముఖంమీద గుడ్డ తొలగించి రెండుక్షణాలు తదేకంగా చూశాడు. అందమైన వసంతముఖం నేడు....

"జీవితం ఒకవరం ప్రసాద్‌గారూ! దాన్ని శాపంగా మాత్రం ఎన్నడూ మారనివ్వకండి."

"కాని వసంతా నీ జీవితం శాపమే అయిందమ్మా" మళ్ళీ ముఖంమీద గుడ్డ కప్పి కన్నీటిని బలవంతంగా ఆపుకొని లేచి వెనుకకు తిరిగాడు ప్రసాద్. ఎదురుగా రాజేషు నిలబడి వున్నాడు. అతడి ముఖంలో జీవంలేదు. మూర్తీభవించిన శోకంలా వున్నాడు రాజేషు.

ం ం ం

చితినుండి లేస్తున్న మంటలను చూస్తున్నాడు రాజేషు. అతడి కంట్లో నీరు ఇంకిపోయింది. అనునయంగా భుజంమీద తడుతూ, ప్రక్కనే నిలబడ్డాడు ప్రసాద్.

"రాజేషు! ఇలా నీ సాన్నిధ్యంలో వుంటె ప్రపంచంలో నాకింకేమీ అక్కర్లేదనిపిస్తోంది.

"స్త్రీకి స్వంత అభిప్రాయం. స్వంత ఆలోచనా వున్నంతకాలం సుఖపడింది. కాని ఈనాటి స్త్రీ ప్రతి చిన్నవిషయాన్నీ భూతద్దంలోనుండిచూసి భయపడుతోంది మనసుకు శాంతిలేకుండా చేసికొంటోంది."

"నేను ఆడపిల్లనే. కాని నీ మాదిరిగా వేదికలెక్కి ఆదర్శాల ఉపన్యాసాలిచ్చి జీవితంలో మరోలా ప్రవర్తించను. నీ పాదాలదగర ఇంత చోటివ్వు అంటూ నీ పాదాలను కన్నీటితో కడిగే స్త్రీనిమాత్రం కాదు. నువ్వు వివాహం చేసికోనంతమాత్రాన గుక్కెడు విషం మింగి మరణించేదాన్ని అంతకంటె కాదు నేను బ్రతుక్కి భయపడను. ఎన్ని కష్టాలువచ్చినా, బాధలు వచ్చినా భరిస్తాను. ఈ జీవితాన్ని సాధించి తీరుతాను. మీలాటివారికి బుద్ధిచెప్పేరోజు త్వరలో వస్తుంది కాచుకో" వివిధ రకాలుగా మాట్లాడుతున్న వసంత గుర్తు వచ్చి కుమిలిపోయాడు రాజేషు!

'ప్రభవించే ఉషస్సులా
ప్రజ్వలించు రజస్సులా
ముందుకే సాగుతాం' దూరంగ తేలిపోతున్నట్లు వసంతపాట అతడికి వినిపిస్తుంది.

చివరకు అందమైన, ఆరోగ్యవంతమైన వసంతకు ఏ గతి పట్టింది?

కుచ్చితమైన సంఘాన్ని ఎదుర్కొని జీవిస్తానన్న వసంత ఏమైంది?

బ్రతుక్కి భయపడను. కష్టాలొచ్చినా దుఃఖాలొచ్చినా ఢీకొని జీవితాన్ని సాధిస్తానన్న వసంత ఏమైంది?

ఘోరంగ, భయంకరంగ, నగ్నంగ కుళ్ళిపోతూ గుర్తించటానికి వీలుకాని శవంలా నదిఒడ్డుకు కొట్టుకువచ్చిందా?

కుసుమించే జీవితం అనుభవించకుండానే అంతమయ్యావా వసంతా!

ం ం ం

"నువ్వు చెప్పింది కథకాదు" అన్నాడు మిత్రుడు. నేను మాట్లాడలేదు.

"యదార్థాన్ని చెప్పి ఏం చేద్దామని? ఇలాటి దుష్క్రియలని ఖండించు, వైరితలలు వేసే కామ ప్రవృత్తిని గర్హించు. తోటివాడి బంగారు జీవితాన్ని నాశనం చేసేవాడిని నిలువునా దహించు మనిషిలోని మృగత్వాన్ని పారద్రోలడానికి, పడిపోతున్న నైతిక విలువల్ని నిలబెట్టటానికి శక్తివంచన లేకుండా కృషిచెయ్యి. కఠినమైన తీసికోవల్సిన చర్య తీసికోని ఈప్రజకు ఉద్బోధించు.

సహజీవన సౌభాగ్యం గురించి వీరికి తెలియజేయి. నీ కవితాశక్తితో కృశిస్తున్న నీతికి జీవంపోయి" ఇంకా ఏదో ఆవేశంతో చెప్పుకుపోతున్నాడు మిత్రుడు.

"నువ్వెంత పిచ్చివాడివి!" అన్నాను నేను.

"ఏం?" తన ఉపన్యాసం ఆపి అడిగాడు వెంటనే.

నేను జవాబు చెప్పలేదు.

మధ్యంతర ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెసు అఖండ విజయం గురించి చెబుతుంటే వార్తలు వింటూ కూర్చున్నాను.